

**అత్తయ్య** ఊరు వెళ్ళాలి అని అమ్మ అనేటప్పటికి పచ్చటి పొలాలు, తెల్లటి కొంగలు, మామిడితోట జ్ఞాపకం వచ్చి కాసేపు సీతాకోక చిలుకల్లా మనోవీధిలో నృత్యం చేశాయి.

శశిరేఖ పెళ్ళిట. ఆమె మా మేనత్త కూతురు. చురుకుపాలు ఎక్కువగా గలది. ఏ మాటా మొహంమీద అనేస్తుంది. ఆమెను నాలుగేళ్ళ క్రితం చూశాను. అప్పటికి ఆమెకు పది పన్నెండేళ్ళు ఉండచ్చు. ఇప్పు డెలా మారిందో? మొన్నటి దాకా ఆమెను డిస్ట్రిక్ట్‌లో మామయ్య చదివించాడట కూడా. మళ్ళీ ఏమొచ్చిందో, ఇప్పుడే పెళ్ళి చేస్తున్నాడు.

అత్తయ్య లోపలనుండి వచ్చి ఆప్యాయంగా పలకరించింది. అమ్మవాళ్ళు రాలేదేమని అడిగింది. 'ఎంత పొడుగయ్యావు బావా' అంది శశి. "మా గుమ్మాలే సరిపోవడం లేదు మరి." చీరలో విందుగా కనిపించింది శశి. ఇలా కాసేపు మాటాడిం తర్వాత అక్కడికి ఒకామె వస్తూ, "ప్రయాణం సుఖంగా జరిగిందా?" అని అడిగింది. శశి 'పిన్నమ్మ' అంది, పరిచయం చేస్తున్నట్టుగా. నమస్కారం చేస్తూ సుఖంగానే జరిగిం దన్నాను. 'మీరు మర్యాదకు అంటున్నారు కాని, నే న్నమ్మను. ఇక్కడికి రావాలంటే దేశంలో ఎన్ని రకాల వాహనాలున్నాయో దాదాపు అన్నిటిమీదా రావాలి మరి' అంది ప్రతి నమస్కారం చేస్తూ. ముఖం కాస్త గంభీరంగా ఉన్నా చివరికి చిన్నగా నవ్వింది.

పందిరికి కట్టిన మామిడి తోరణాలు, వెల్లవేసిన తెల్లని గోడలు, గుమ్మాలకు ఎర్రటి జాజు, అక్కడక్కడా ఒలికిపోయిన పసుపు కుంకుమ, అంతటా ఓవిధమైన పరిమళం—హడావిడిగా అటూ ఇటూ తిరుగుతూ కనిపించే వాళ్ళూ—అయినా విశ్రాంతగా పందిట్లో కూచున్న వాళ్ళూ—ఇదీ పెళ్ళింట్లో వాతావరణం.

వచ్చి రెండు రోజు లయిందో కాలేదో పెళ్ళివారందరి తలలో నాలుకయ్యాను. నా పలుకుబడికంతా కారణం మామయ్య బ్రతిమలాడితే అక్కడక్కడా చేయూత ఇచ్చాను. మీదు మిక్కిలి పెళ్ళి కావలసినవాణ్ణి! అప్పుడే ఇద్దరు ముగ్గురు పెద్ద మనుష్యులు 'పెళ్ళయిందా' అని ఉపక్రమించారు. 'అయిందండీ. ఒక పిల్లవాడు' అన్నాను కాస్త సిగ్గు అభినయిస్తూనే. లేకుంటే సవాలక్ష ప్రశ్నలువేసి విసిగిస్తారు. ఇంతలోకీ సందడికంతా మకుటాయమైన సన్నాయి మేళం హుందాగా పందిట్లోకి ప్రవేశించింది. ఇహ లాభంలేదు. ఈ రొదలోంచి తప్పుకోవాలి. పందిరికింద దూరంగా కొందరు పిల్లలు కలిసి ఆడుకుంటున్నారు, ఈ గోలేమీ పట్టనట్టు. ఈ రొదలోంచి పారిపోయి నిశ్చింతగా ఆ పిల్లలతో ఆడుకోవాలని విచిత్రమైన ఆలోచన కలిగింది. కాని అది కేవలం ఆలోచన మాత్రమే; ఆచరణ కాదు. ఎక్కడేనా, ఏకాం

# పునరావృత్తి 'జయప్రద'

మార్పు సహజం. అంగీకరించక తప్పదు, ఎప్పటికి అయినా. తారతమ్యం ఉండకపోదు. మార్పు ఎరుగని పరిస్థితే మెరుగుగా ఉండడం కూడా కద్దు. అలాంటప్పుడు ప్రతిఘటించడం కర్తవ్యమా? లేక సమాధానపడి మంచిని అన్వేషించడం యుక్తమా? శాంతిసుఖాలకు ఆధారమైనది ఏది?



తంగా కూచొని నే నేమిటో ఆత్మ విమర్శ చేసుకోవా లనిపిస్తోంది. ఏ రేడియోలోనో, కథానికలోనో అవుతే ఈ సందడిని హాయిగా వినవచ్చు కాని, ప్రత్యక్షంలో అంత తిరోగమనం ఉంది. కొన్ని కొన్ని దూరంగా ఉండి చూస్తేనే మంచి అనుభూతి ఉంటుంది. అతి వాస్తవికతలో 'లిటరసీ' లోపిస్తుంది.

కాని ఆ ప్రపంచంలో నా అన్నవాళ్ళు ఎవరూ కనిపించలేదు. మామయ్యను పలకరించడానికి భయమేసింది; ఏం పని పురమాయిస్తాడో? పోతే అత్తయ్యనో, శశినో కలవాలి. మెల్లిగా అంత:పురంలోకి దారితీశాను.

గబుక్కున అంతమంది ఆడవాళ్ళను చూసేప్పటికి వేయి స్పాట్‌లైట్స్ ఒక్కసారి వెలిగినట్లయింది. ఎవరి ముఖమూ చూళ్ళేక పోయాను. తడబడుతూ నిలబడడం చూసి శశి లేచి బయటికి వచ్చింది.

"ఏం బావా ఇలా వచ్చావ్" అంది.

"మై గుడ్‌నెస్! అంతమంది ఆడవాళ్ళున్నా

## పునరావృత్తి

రంటే నే చస్తే రాకపోదును. నేరక వచ్చాను. కాని, అయినా అంతమంది అలా తినేసేట్టు చూస్తే ఈ నరుడు ఎలా బ్రతగ్గలడు?"

అని నావేపు నోరు సున్నాలా చుట్టి క్షణంసేపు చూసి ఆ తర్వాత కిలాకిలా నవ్వింది.

"ఎలా బావా, ఈ మాత్రానికి భయపడి పోతే—మళ్ళీ కో ఎజుకేషన్ కాలేజీలో చదువుతున్నావ్? ఏం లాభం, వ్చ్" అంది.

"కాలేజీలోనా? నా పిచ్చి తల్లీ, అక్కడ మాదే మెజారిటీ. మేమే వాళ్ళను చూస్తాం, తెలుసా? అది సరేగాని, నాకు ఏకాంతం కావాలి, శశీ! ఈ రొదలోంచి ఎలా అయినా తప్పించు" అన్నాను ప్రాధేయపడుతూ.

"ఒక్క ఏకాంతం చాలా, సాయంత్రం అక్కర్లేదూ?" అని నవ్వి "ఊహు, లాభం లేదు; హిమాలయాల్లోకి వెళ్ళాల్సిందే—"నుదుటి మీద వేళ్ళతో పియానో వాయిస్తూ, 'పిన్నమ్మ గదితప్ప ఇంకెక్కడా ఏకాంతం దొరకదు' అని నవ్వుగా 'ఏకాంతమూ, సాయంత్రమూ' అని పాడుతూ అటువేపు దారితీసింది.

ఓ, గది తలుపులు తెరిచింది. ఆ గదిలో నన్నాకర్షించింది ఒక బుక్‌షెల్ఫ్. బెడ్ అంచుమీది ఓ పాత వారపత్రిక తీసి యథాలాపంగా పేజీలు తిరగవేశాను. లోపలి పేజీలో పైన చిన్నగా 'సుమిత్ర' అని ఉంది. సంవత్సరం క్రితం మామయ్య తమ్ముడి పెళ్ళయింది. ఆ పెళ్ళికి నేను రాలేదు. ఈమెను చూడ్డం ఇదే మొదటిసారి. ఆమె ముఖం చూడగానే ఎందుకో చప్పున ఒక అభిప్రాయం ఏర్పడింది. ఈ జీవితంపట్ల అసంతృప్తి ఉన్నట్లు, ఇంకేదో ఆశించి ఎదురుచూస్తున్నట్టుగా అర్థం చేసుకున్నాను.

"ఇహ నే వెళ్ళనా" అంది శశి, "అవతల నాకోసం ఎదురు చూస్తూండవచ్చు ఆపూట దాకా పెళ్ళికూతుర్ని."

"వెళుదువు కాని. పిన్నమ్మ గురించి కాస్త ఇన్‌ఫర్మేషన్ కావాలి."

"ఏమిటో?"

"అదే, సుమిత్ర గురించి"—అని అన్నానో లేదో శశికి ఆమెపట్ల ఇదివరకే ఖచ్చితమైన అభిప్రాయం ఏర్పడినట్టుంది.

"కాస్త క్రీమర్. ఈ పరిసరాలు ఆమెకు సరిపడవు. నాగరక కుటుంబంలో పుట్టి పెరిగినామె అవుతే మాత్రం ఈ పల్లెటూరిలో గడపాలివచ్చింది, పాపం" అంది. అందో లేదో ఇంతలోకే గదిలోకి ఆమె వచ్చింది.

నా గుండె క్షణంసేపు ఆగినట్టయింది. అందాకా నే నేదో దొంగతనం చేస్తున్నవాడిలా భయపడ్డాను.


"అరె! మీ రిద్దరూ ఇక్కడున్నారా—మీ కోసం బావగారు ఎవర్నో అడగడం విన్నాను"—నన్ను ఉద్దేశించి అని, "ఏం, శశీ! ఎవరిమీదో విచారం వెలిబుచ్చుతున్నావు" అంది, నవ్వుతూనే.

"పిన్నమ్మా! నీకు తెలీదనుకుంటా బావ కథలు వ్రాస్తాడని—బావ ఒక పాత్ర గురించి మాటాడుకుంటున్నాం" అంది.

ఇంతలోకే ఎవరో అక్కడికి వచ్చి "నీ కోసం ఇల్లంతా గాలిస్తున్నాం, ఇక్కడున్నావా, పెళ్ళికూతుర్ని చేయాలి" అన్నారు.

"కొంపదీసి ఎవరితోనైనా లేచిపోయిందనుకోలేదు కదా! జీవితంలో అటువంటి పిరికి పని ఎన్నడూ చేయను. వస్తా బావా. ఇంతకంటే ఏకాంతం చూపించలేను, సారీ!' అంటూ వెళ్ళిపోయింది శశి.

"అయితే మీరు ఏకాంతం వెదుకుతూ ఇలా వచ్చారన్నమాట. ఎలా అవుతేనేం మన ఇద్దరి గమ్యస్థానం ఒకటే. అందుకే ఇద్దరి




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగు వానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేమయినా వున్న యెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూర్తిపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (AW-3) Jullundur City.**

కోరికా తీరలేదు మరి'' అంది మెల్లిగా నవ్వుతూ. వెంటనే నేను ''ఇక్కడ నేనుండడం మీకేం అభ్యంతరం లేదు కదా'' అన్నాను.

''అబ్బే, ఎంతమాత్రమూ లేదు. పైగా మీరు మా అతిథులు. అంతేకాకుండా మీతో మాటాడా లనిపిస్తూంది.''

''నాకూ అంతే. స్త్రీలతో మాటాడ్డం అంటే నాకు ఇష్టం. అందులో నాకంటే పెద్ద వారితో అవుతే మరీ మంచిది'' అన్నాను. నా మాటలు నాకే చిత్రంగా కనిపించాయి. స్వగతంగా అనుకునే మాటలు పైకి అనేశాను. బహుశః ఆమె చూపించే చనువును ఊతగా చేసుకొని అలా మాటాడానేమో?

''ఏమిటీ? మీకంటే నేను పెద్దదాన్నా! వయస్సులోనా, బంధుత్వంలోనా?''

''రెండు విధాలా అనుకుంటూ.''

''అవుతే నా వయస్సు ఎంతనుకుంటున్నారు?''

సందిగ్ధంలో పడ్డాను. స్త్రీ సమక్షంలోనే ఆమె వయస్సు నిర్ణయించడంలో ఎంతో ఇబ్బంది ఉంది. అయినా, ''నేను ఇరవై ఒకటి. మీరేమో అంతకుమించి ఉండాలి'' అన్నాను ఇదమిత్థంగా తేల్చకుండా.

''మీరు పొరపడ్డారు. నేను మీకంటే చిన్నదాన్ని. నాకింకా ఇరవై దాటలేదు.''

''నిజంగానా! కాని అదేమంత పెద్ద తేడా కాదు. అయినా, వయస్సుకుమించి అనుభవం వల్ల కావచ్చు స్త్రీలు పెద్దవారుగా కనిపిస్తారు.''

''నేను అలా కనిపిస్తున్నానా?'' అంది ఒకింత ఆశ్చర్యపోతూ.


మళ్ళీ ఇరుకులో పడ్డాను. రాను రాను నేను ఉద్విగ్నుణ్ణవుతున్నట్టు తోచింది. నుదుటి మీద కొన్ని చిరుచెమట పట్టినట్టుంది. అంతగా స్త్రీలతో మాటాడే అలవాటు లేనందువల్ల కావచ్చు. ఎలా అయినా ధోరణి మార్చాలన్న ఉద్దేశ్యంతో—

''మీ రొక్కరే కాదనుకోండి. కాని శశిని చూడండి. చిన్నప్పుడు ఎలా ఉందో ఇప్పుడూ అలానే ఉంది. శరీరం కాస్త మారినా ఏమీ మార్పులేదు.....అది బొమ్మ అవుతే చూడాలని ఉంది.''

''చిత్రంగా ఉంది మీ కోరిక. ఇంకా చాలా నాళ్ళు కావాలి మీ కోరిక తీరడానికి. అది ఇప్పుడిప్పుడే ఆడుతూ పాడుతూ పెళ్ళి చేసుకుంటూంది'' అంది. అవతల దీర్ఘంగా సన్నాయి సంగీతం వినబడింది.

''చెప్పలేం. మనుష్యులు ఒకొక్కసారి ఊహించలేనంతగా మారిపోతారు.''

''జీవితంలో ఎక్కడో బాగా కుదుపు తినందే మనుష్యులు మారరు అనుకుంటూ. పోనీలెండి ఆ విషయం. ఇక్కడ మీ కెలా ఉంటూంది?''



# నంగల్ డామ్

ఫోటో—యు. వి. ఎస్. ఎస్. శర్మ (రాజమండ్రి)

''నావరకు నాకీ ఊరుపట్ల మధుర స్మృతు లున్నాయి. తరచు సెలవుల్లో వస్తూంటాను.''

''కావచ్చు. సెలవుల్లో వచ్చి వారం రోజులే కనుక మీరు ఆనందించగలరు. కాని ఒక నిండు జీవితం అంతా ఇక్కడ గడుపగలరా?''

''దాన్ని గురించి నే నింతవరకూ ఆలోచించ లేదు. కాని మీ కీ వాతావరణం సరిపడనట్లు తోస్తూంది, నిజమేనా!'' అన్నాను.

''మీ రన్నట్లే. మొన్నటిదాకా జీవితం అంతా ఈ పరిసరాల్లో గడపాల్సి ఉంటుందని ఎన్నడూ ఊహించలేదు. ఒక విధంగా ఊహించని పరిస్థితులు తటస్థించడంవల్లనే కావచ్చు, తట్టుకోలేం.''

నేనేమీ మాటాడలేదు. కొన్ని క్షణాలు మౌనంగా గడిచాయి. ఆమె తన అనుభవం మాటాడుతూందని ఊహించకపోలేదు. లేచి కిటికీవేపు వెళ్ళి నిలుచున్నాను.

''ఒక్కసారి ఆ కిటికీలోంచి చూడండి. ఊరు అంటుకునే పొలాలు, బురద, అంత తేమ ఉన్నతర్వాత దోమలు లేకేం చేస్తాయి? ఇంకా వర్షాకాలం చూడాలి. ఇల్లంతా బురదగానే కనిపిస్తుంది. ఒక్కొక్కసారి గెంతుతూ నడవాల్సి వస్తుంది.....ఇదో కూప స్థ మండూకపు జీవితం. మూడుమైళ్ళు వెళ్ళాలి బస్ కోసం. అదీ గవర్నమెంట్ బస్ కాదు. కాస్త వర్షంపడితే అది నడవదు. గమ్యస్థానం చేరు తుందన్న నమ్మకమూ ఉండదు, చేరేదాకా'' అంది. ''మీరు మేరీ ఎల్లన్ ఛేస్ రాసిన 'ఏ గుడ్ హెరిటేజ్' చదివారా?'' బుక్ షెల్ఫ్‌లో వెదుకుతూ అడిగింది. ''దాంట్లో ఇరవయ్యో శతాబ్దం వచ్చేదాకా మా ఊళ్ళో ఎవరింట్లోనూ స్నానాలగది అంటూ ప్రత్యేకంగా ఒకటి ఉండేది కాదు అని ఆమెఅంటుంది'' అంటూ ఒక పుస్తకం బయటికి తీసి, పేజీలు తిరగేసి ఒక దగ్గర మడిచి నా కందిచ్చింది. మార్జిన్‌లో గుర్తు పెట్టిన ఆ వాక్యం వెంటనే కనిపించింది. ఆ వాక్యంకిందే ''వంటింటి పొయ్యి ప్రక్కనే స్నానాల తొట్టె ఆ రోజుల్లోని ఆచారం'' అని ఉంది. పొయ్యిమీదుండి వచ్చే వంటల వాసన పీలుస్తూ స్నానం చేయుడం ఆ రోజుల్లో హాయిగా ఉండేదని ఆమె రాసింది. నవ్వుతూ కళ్లెత్తి చూశాను. ఆమె నావేపే చూస్తూంది.

''గమ్మత్తు ఏమిటంటే ఇరవై శతాబ్దంలో ఇన్ని రోజులు, సంవత్సరాలు గడిచినా మనం అదే స్థితిలో ఉన్నాం'' అంది, ఆశ్చర్యపోతూ. ఇంతలోకే ఎవరో వస్తే ఆమె వెళ్ళిపోయింది.

నేను అదే పుస్తకం చదువుదామని కూచున్నాను. అయినా ఆమె గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాను. ఇంత దీర్ఘంగా అంతగా పరిచయంలేని స్త్రీ మాటాడ్డం అదే మొదటిసారి. అదీ ఆమె అంతగా చొరవ చూపించకపోతే మాటాడ్డం నావల్ల జరగని పని.

ఆ తర్వాత వీలు చేసుకొని ఆమె గురించి అడిగినపుడు ఇంకా కొన్ని వివరాలు శశి చెప్పింది.

''అప్పుడు బాబాయి హై'బాద్‌లో చదువుతున్న రోజుల్లో సంబంధం నిర్ణయం అయింది. అప్పట్లో బాబాయి ఇంటర్‌లో బాగా మార్కులు తెచ్చి మెడిసిన్ చదువుతాడని పిల్ల వారికి చెప్పడం జరిగింది. కాని ఇంటర్‌లో ఒకసారి తప్పి కొద్ది మార్కులతో ఆ తర్వాత పాసయాడు బాబాయి. కొన్ని రోజులు పైకి చదివాడు కాని దానివల్ల భవిష్యత్తు లేదనో, చదవాలన్న అభిలాష లేకనో ఇంటివద్దనే ఉంటున్నాడు.

అయితే పిన్నమ్మ ఆశించింది వేరు. భవిష్యత్తు ఉన్నతంగా ఊహించి కలలు కన్నది. బాబాయ్ ఏ డాక్టరీనో పాసవుతే సిటీలోనో కనీసం టవున్‌లోనో జీవితం హాయిగా గడప వచ్చనుకున్నది. ఒక్కసారి అనుకున్నదంతా తారుమారు అయేప్పటికి ఈ పల్లెటూరు

జీవితంపట్ల విరక్తి పుట్టింది. తరచు పుట్టింటికి వెళ్తాంటుంది. ఇదే విషయం ఒకసారి నలుగురు అమ్మలక్కలు చోద్యంగా చెప్పుకుంటున్నపుడు విని నిష్కర్షగా, తన గురించి చాటుగా మాటాడవద్దని చీవాట్లు పెట్టడం జరిగింది—తన గురించి సందేహా లుంటే తననే అడగాలని ఆమె అభిమతం కావచ్చు—అమ్మమీది కోపం కొద్దీ ఒకసారి పొయ్యిమీది గిన్నె దింపుతూ చేతులు కాల్చు కుంది. ఇపుడిప్పుడు 'టీ' చేయడం నేర్చు కుంది. నాతో మాత్రం స్వేచ్ఛగా మాటాడు తుంది. కాలక్షేపానికి చాలా పుస్తకాలున్నాయి. తన బట్టలు తనే ఉతుక్కుంటుంది. చెప్పడం మరిచాను, ఆమె ధర్మాన్నే ఈమధ్య ప్రత్యేకంగా స్నానాల గది అంటూ ఏర్పడింది."

శశి, పెళ్ళి తర్వాత అత్తారింటికి వెళ్ళి పోయింది. అత్తయ్య బలవంతాన ఇంకా నాలుగు రోజులు అక్కడే ఉన్నాను. ఈ రోజుల్లో నా గురించి సుమిత్ర శ్రద్ధ తీసు కున్నట్టుగా కనిపించింది.

ఒకనాడు మధ్యాహ్నం ఏమీ తోచక పుస్తకంకోసం ఆమె గదిలోకి వెళ్ళాను. బల్లమీద చోళీ ఉంచి చేతులతోనే ముడతలు సరిచేస్తూంది. నేను షెల్ఫ్‌లో వెద కడం చూసి ఆమె,

"మీకు ఇంగ్లీషు బుక్ కావాలంటే

# పునరావృత్తి

ఇస్తాను" అంటూ పుస్తకాల మధ్యనుండి ఒకటి పైకి తీసిఇచ్చింది.

"మీరు చదివారా? ఎలా ఉంది?" అన్నాను యథాలాపంగా, తీసుకుంటూ.

"ఆ చదివాను. కాని అక్కడక్కడా కొంత అర్థం కాలేదు" మడత పెట్టిన చోళీని ఒక పక్కకుపెట్టి మరో చోళీని చేతుల్లోకి తీసు కుంటూ అంది.

విలియం హెన్రీ హడ్సన్ రాసిన "గ్రీన్ మాన్షన్స్" అది. నేను బుక్‌ను అర్థం చేసుకోవ డానికి "ఫ్లావ్" మీది పరిచయం చదువు తున్నాను. పుస్తకం అవుతే చదవలేదు కాని అదే పేరుతో వచ్చిన పిక్చర్ చూశాను. అటు ప్రక్క బుక్ టైటిల్‌కింద 'శారద' అని ఇంగ్లీషులోరాసిఉంది. " 'శారద' ఎవరు?" అని అడిగాను.

చటుక్కున తల పైకెత్తి చూసింది ఆమె. వెంటనే పుస్తకంలో రాసుండడం చూసి అడిగానని అర్థం చేసుకొంది కాబోలు.

"మా చెల్లెలు. ఆమె బలవంతంమీదే ఆ పుస్తకం చదివాను. హైదరాబాద్‌లో చదువు తూంది." కాసేపాగి మళ్ళీ "జీవితంలో ఇక నేను

మీకిష్టమైన నూనెలోనానబెట్టుడు
కాష్మీర్-కుసుం
కేశములను పెరిగించును. అకాలనెరనుమాన్పును.
చరుమ ఉపద్రవములకు
సౌంటులక్స్ములాము
చరుమ అపాయములకు
"క్రోడి" శ్రేష్ఠమైన ఉదువత్తులు, సువాసనలు & ఫ్లవర్ డస్ట్ ప్రేష్టకు
నంజనగూడు పండ్లపొడి & అపూర్వ ఔషధములు..
నన్‌జన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము

మీ అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవుసరం. ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది. గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది. మీ అందం దిన్నాదినాభివృద్ధి అవడానికి నెలకు అధమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి. ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును. మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్నియిస్తుంది. ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు. అన్నిషాపులలో దొరకును
జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

ఆశించేది, ఆచరణ జరుగుతుందన్న నమ్మక మున్నదీ ఒక్కటే. శారద పెళ్ళి విషయంలో ఎలాంటి పొరపాటూ జరగకుండా అదేనా సుఖంగా జీవిస్తుంటే చూడాలని ఉంది" అన్నది. ఈ మాటలు చాలా దృఢమైన విశ్వాసంతో మొదటిసారిగా నాకే చెబుతున్నట్టుగా విన్పిం చాయి. నేను నిశ్శబ్దంగా కూచున్నాను.

ఇంకా కొన్ని రోజులు ఆ ఇంట్లో ఉండ డానికి భయమేసింది. సుమిత్ర మాటలు వింటూంటే ఆ ఊరుపట్ల నాకున్న సదభి ప్రాయం పోయేట్టున్నది. అలా అని సుమిత్ర పట్ల ఓ విధమైన జాలి లేకపోలేదు. కాని నావి దృఢమైన అభిప్రాయాలు కావని తేలి పోతూందా? అభిప్రాయాలు కాలగమనంతో పాటు ఎదుటి వ్యక్తులతో మారుతూంటాయి కాబోలు. మార్పు సహజమూ, అభివృద్ధిదాయ కమూ అవుతే మారడానికి అభ్యంతర మేమీ లేదు. రోడ్డుప్రక్క మైలురాయిలా జీవితం స్తంభించిపోక రోడ్డుమీది వాహనంలా బ్రతుకు సాగాలి. చిత్రం ఏమిటంటే మైలురాయికీ ఉన్నాయి కర్తవ్యమూ, ఆశయమూ!

నేను వెళ్ళేటప్పుడు సుమిత్ర ఒక లెటర్ ఇస్తూ శారదను కలుసుకొని ఇవ్వమంది. ఆమె కాస్త బాధ పడినట్టు నాకు తోచింది.

అంతకుముందు పరిచయంలేని శారదను కలుసుకొని మాటాడ్డం అంటే ఓవిధమైన సిగ్గూ, భయమూ వేశాయి; అందులో గర్ల్స్ హాస్టల్‌వెళ్ళి. అయినా ధైర్యంచేసి ఆదివారం హాస్టల్‌కు వెళ్ళాను. నేను పొందిన ఉద్వేగం చప్పున చల్లారింది. ఆమె కొందరు స్నేహితులతో పిక్‌నిక్ వెళ్ళినట్లు తెలిసింది. సుమిత్ర ఇచ్చిన లెటర్ కవర్‌లోపెట్టి పోస్ట్ చేశాను.

సుమిత్రకు అంతదూరంలో ఉన్నా ఆమె గురించిన భావాలు నన్ను విశేషంగా కలవర పెట్టాయి. ఒకవిధంగా దూరంగా ఉన్నాను కాబట్టే మరింత ఆమెను సమీపించాను కాబోలు. ఏమయినా, సుమిత్ర జీవితానికి ఉత్ప్రేరణ కావాలి. సుమిత్ర నిరాశాపూరిత జీవితాంధకారంలోకి ఒక చిన్నజ్యోతి తీసుకొని ప్రవేశిద్దామనుకున్నాను. ప్రత్యక్షంలో విడమరిచి చెప్పలేని ఎన్ని విషయాలో వ్రాతమూలంగా కూలంకషంగా చెప్పవచ్చు. కాని మళ్ళీ నాలో ఏవేవో ఆలోచనలు రేగి ద్వైదీభావం తలెత్తింది.

ఇలా సందిగ్ధావస్థలో కొట్టుమిట్టాడుతున్న రోజుల్లోనే శశి దగ్గరినుండి లేఖ వచ్చింది. చదివి నిర్విణ్ణుణ్ణి అయాను. నా కళ్ళను నేను నమ్మలేకపోయాను. మళ్ళీమళ్ళీ చదివాను. జీవితంలో అదో కొత్త అనుభవము. మొన్న మొన్నటిదాకా మన మధ్య ఉన్న వ్యక్తిని ఇహ చూడను అన్నభావం అప్పట్లో కొత్త అనుభవమే. సుమిత్ర చనిపోయిందని ఆ ఉత్తరంలో ఉంది. ఇహ ప్రసూతికి హాస్పిటల్‌కు తీసుకువెళ్దామనే రోజుల్లోనే అనుకోకుండా ప్రసవం జరిగిందట.

కాని అందులో జ్వరం తిరగబెట్టగా బండిమీద హాస్పిటల్‌కు వెళ్ళేటప్పటికి చనిపోయిందట. పుట్టిన అబ్బాయి మాత్రం క్షేమం. కాని, చనిపోతూ చనిపోతూ సుమిత్ర ఎవరికీ ఏమీ చెప్పలేదా?

కొన్నినెలలు గడిచినతర్వాత మళ్ళీ శశి దగ్గరనుండి లేఖ వచ్చింది. ఈ లేఖకూడా నాలో తుఫాను రేపింది. బంధువులందరూ మావయ్యను మళ్ళీ పెళ్ళి చేసుకోమనీ, అనుభవించే వయస్సు ముందు చాలా ఉందనీ కదిపిచూశారట. పెళ్ళిమాట ఎత్తగానే కళ్ళనీళ్ళతో ఏమీ చెప్పలేకపోయేవాడట. ఇప్పుడిప్పుడు శారదను తప్ప మరొకరిని పెళ్ళి చేసుకోనని అన్నాడట. మొదట శారద తల్లితండ్రులు ససేమిరా అన్నప్పటికీ సుమిత్రకొడుకు భవిష్యత్తు దృష్టిలోకివచ్చి ఒప్పుకున్నారట.

సుమిత్ర శారద పెళ్ళి విషయమై నాకు చెప్పిన మాటలు ఆమె తల్లితండ్రులకు ఎవరికీ చెప్పలేదా? చెప్పినా అంతగా ఖాతరు చేయలేదా? ఈ సంబంధానికి శారద ఎలా ఒప్పుకొంది? ఏదో చరిత్ర చర్వితచర్వణం అవుతున్నట్లుగా అనిపించింది. ఇదంతా జరుగుతూంటే నే నేదో నేరం చేస్తున్నవాడిలా బాధపడ్డాను. నా కర్తవ్యం ఏదో మరిచిపోతున్నట్లుగా తోచింది. ఆనాడే శారదను కలిస్తే పరిణామం మరోవిధంగా ఉండేదేమో ? చరిత్రలో తన మరణానికి సీజర్ చేసిన తప్పిదం జ్ఞాపకం వచ్చింది. మళ్ళీ నా ఆలోచనలు నాకే మరో కోణంనుంచి ఆలోచించినప్పుడు సబబుగా తోచలేదు.

పెళ్ళికి రమ్మని కోరుతూ శశి ఆతర్వాత ఓ ఉత్తరం రాసింది. వెళ్దామని స్టేషన్‌దాకా వెళ్ళి తిరిగివచ్చేశాను. శారదను కలుసుకోవాలన్న ఔత్సుక్యాన్ని కొన్నాళ్ళదాకా బలవంతాన అణచుకున్నాను.కొన్నాళ్ళకు ఒకరోజు శారద అక్కడ ఉన్నదీ లేనిదీ తెలుసుకొని వెళ్ళాను.

ప్రతిసారీ ఏ ఉత్సాహంతో వెళ్ళతానో ఆ ఉత్సాహం నాలో లేకపోయింది. శారదను కలుస్తానన్న అభిలాష తప్ప మరేమీ లేదు. ఏమీ మార్పు లేదు. అదే వాతావరణం. అత్తయ్య నా రాకపట్ల ఎప్పటి ఉత్సాహమే కనపరిచింది. నాకంటె ముందే శారద నమస్కారం చేసింది. ఏ బిడియమూ లేకుండా ఆమెవేపు చూచి ప్రతి నమస్కారం చేశాను. ఇప్పుడిప్పుడే ఎదుటి స్త్రీ ముఖంలోకి ఏ భయమూలేకుండా చూడ గలుగుతున్నాను. పురుషుడు అంతక్రితం పరిచయంలేని స్త్రీ ముఖంలోకి ధైర్యంగా చూడలేకపోవడం, మాటాడలేకపోవడం అంటే తనలోని బలహీనతే కారణమని ఎవరో స్త్రీ అనగా విన్నాను. శారద ముఖంలోకి చూచి చప్పున **ఏభావమూ** చదవలేకపోయాను.

"**ప్రయాణంసుఖంగా జరిగిందా**—నేనన్నను." సుమిత్ర **మాటలు దూరాన** గుడిగంటల్లా ధ్వనించాయి. **క్షణంసేపు** హృదయంలో సన్నని బాధ **తలెత్తింది.** శారద మాత్రం ఏమీ మాటాడలేదు. అత్తయ్యమాత్రం ఇంటివద్ద విషయాలు ఉత్సాహంగా అడుగు తూంది. శారద కాసేపుండి లోపలికి వెళ్ళి పోయింది. శశి అత్తారింట్లో ఉందిట. శశి ఉంటే శారద గురించి ఒక రెడీమేడ్ అభిప్రాయం చప్పున వెలిబుచ్చేది.

ఉయ్యాల్లో సుమిత్ర కొడుకును **చూశాను.** సుమిత్ర ముఖం దీనంగా **కనిపించింది.** సంవత్సరంక్రితం సుమిత్రను చూశాను. నాపట్ల ఎంతో ఆదరణ చూపించింది. నేను ఇలా పరామర్శించానో లేదో అన్నీ విడమరిచి చెప్పింది. ఒక్క సంవత్సరంలో ఎంతమార్పు! ఎన్నెన్ని జరిగాయి! ఇప్పుడు ఆమె లేదు. ఆమె విషాదపు జ్ఞాపకాలు మిగిలాయి. జ్ఞాపకాలు బాధపెట్టుతున్నాయి. ఉచ్చైస్వరంలో విషాదపు సన్నాయి సంగీతం ఆ ఇంట్లో మూలమూలల నుండి వినిపిస్తున్నట్లనిపించింది. జీవించిన కొద్దినాళ్ళూ నిరాశా నిస్పృహలతో బ్రతికింది. చివరికి తా నాశించిన ఒక్కటీ నెరవేరకపోగా తను అసహ్యపడిన జీవితాన్ని మళ్ళీ శారద ఆక్రమించుకుంది. సుమిత్ర ఇదంతా చూస్తూ జాలిగా ఏడుస్తున్నట్లుగా అనుభూతి చెందాను. అలా ఎంతసేపు ఉయ్యాల్లోకి చూస్తూ నిలుచున్నానో! శారద అక్కడికి వచ్చింది. అబ్బాయి ఎలా ఉన్నాడని అడిగింది. సుమిత్ర ప్రతిబింబం అన్నాను. ఆనాడు ఆమెను కలవ కుండా లెటర్ ఎందు కలా పోస్ట్‌చేశా రన్నది. ఏం జరిగిందీ చెప్పాను. నాగురించి అంతా **ఆతర్వాత** ఆమెకు సుమిత్ర వ్రాసిందట. అప్పట్లో **నన్ను** కలుసుకొని మాటాడాలని చాలా ఉబలాట **పడినట్లు** చెప్పింది. '**అప్పటికీ, సిటీకీ** మీ హాస్టల్‌కూ చాలా దూరం ఉన్నా ఒకసారి మీ కోసం వచ్చి అడిగితే మీరు ఎజుకేషన్ టూరులో ఉన్నట్లు, నెలరోజులకుగాని తిరిగిరారని చెప్పారు' అంది శారద. ఆతర్వాత శారద నాతో స్వేచ్ఛగా ఇదివరకు ఎంతో పరిచయం ఉన్నట్లుగా మాటాడింది.

ఇదివరకు సుమిత్ర ఉన్న గదిలోనే **శారద** ఉంటూంది.బుక్‌షెల్ఫ్‌లో మరిన్ని పుస్తకాలు ఎక్కువయాయి. గోడకు ఒకచిత్రం చక్కని ఫ్రేముతో అమర్చిఉంది. కళ్యాణ్‌సేన్ రచించిన "ప్రేమికులు" అన్న చిత్రం అది. నిలుచొని చూస్తున్నాను. శారద లోపలికి వచ్చింది. అబ్బాయిని తువాలుతో అంతటా చుట్టి రెండు చేతులతో జాగ్రత్తగా వక్షస్సుకు ఆనించి పొదివి పట్టుకుంది. అప్పుడే **స్నానం** చేయించినట్లుంది. బెడ్‌మీద పడుకోపెట్టు**తూ** నేను చిత్రంముందు నిలుచొని ఉండడం **చూసి** 'ఎలాఉంది?' అని అడిగింది. నేను సూటిగా జవాబు చెప్పలేదు. 'ఈ చిత్రం ముందు నిలుచొని కొన్ని నిమిషాలు గడిచాయి' అన్నాను. 'అంత బావుందా' అంది శారద సాలోచనగా. ఒకానొక



కాలేజీ స్నేహితురాలు ప్రజెంట్ చేసిందన్నది. బెడ్ అంచుమీద కూచొని అబ్బాయిని తడిలేకుండా తుడుస్తోంది. నుదుటిమీద చిరుచెమటలో ముంగురులు తడిశాయి. ఎందుకో నాకు శరత్ పాత్రలు నేను నేనంటూ స్మృతిపథంలోకి రాసాగాయి. నేను కాలేజీ అమ్మాయిగా ఏవేవో ఊహించుకున్న శారద ఇలా సాక్షాత్కరించేప్పటికి నేను ఒకింత

# పునరావృత్తి

చకితుణ్ణయాను. పౌడర్ వేసి చొక్కా తొడిగింది. ఇప్పుడే వస్తా అంటూ అబ్బాయిని తీసుకొని బయటికి వెళ్ళింది. నేను బుక్ షెల్ఫ్‌లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలు ఏవిటో చూడ


## మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు.- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు.- రూ 3-50.
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు రూ 3 50.
సంతానము.- గర్భనిరోదానికి 60 నవీన సులభ మార్గాలు రూ 3 50
అమ్మక రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు రూ 6-00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ 5 00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోస్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర



## డాక్టరు కండి!

పోస్టుద్వారా ఇంటివద్దనే హోమియోపతి నేర్చుకుని ఎం. డి. హెచ్. డిప్లమో పొందండి. ఫ్రీ ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

TAGORE HOMOEOPATHIC COLLEGE & HOSPITAL, (A.P.W.V.) Bahadurgarh, Near Delni.






అతి త్వరలో

ఉదుర్లను బలపరచుటయే గాక, మనోహరమైన విడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపత్తివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.



రీటా

అందమైన కేశ సంపదకు

రీటా కంపెనీ, మద్రాసు-1

R-5-TG


డానికి ఉపక్రమించాను. ప్రతి పుస్తకం 'అవుట్‌లుక్' మాత్రం చూస్తున్నాను. కొంతసేపటికి శారద లోపలికి వచ్చింది. పనితీరి తీరికగా ఉన్నట్లు కనిపించింది. నేను పుస్తకాలు వెదకడం చూచికావచ్చు— 'పాపం మీ కిక్కడ బోరింగ్ అవుతూందను కుంటా' అంది. ఓ పుస్తకం బయటికి తీసి, 'అబ్బే. ఎంతమాత్రం కాదు. ఇన్ని పుస్తకాలున్న తర్వాత ఆమాట ఎలా అనగలను? పోతే, మీకిక్కడ ఎలా ఉంటూంది?' అని అడిగాను.

'నేనుమాత్రం ఎలా అనగలను ఇక్కడ నాకు బాగాలేదని ఇన్ని పుస్తకాలున్నతర్వాత' చెక్కిళ్ళు కదలగా కళ్ళతోనే నవ్వుతూ అంది. స్వచ్ఛంగా నిండుగా ఉందా నవ్వు.

'కాని ఇదివరలో ఏదో కాలక్షేపానికి చదివినా, పుస్తకాలవల్ల ఎంత ఆనందం ఉందో ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నా' అంది.

'మన విజ్ఞానమూ సంస్కారాన్నీ బట్టి పుస్తకం అర్థం అవుతుంది. ఇప్పుడు చదివిన పుస్తకం కొన్నాళ్ళకు కొత్తగా మరింత చక్కగా కనిపించవచ్చు. అంతేకాకుండా కొందరి ఉద్దేశ్యంలో మనుష్యులూ అంతే. అర్థం చేసుకునే సామర్థ్యమే ఉండాలి కాని మనుష్యులు పుస్తకాలకంటే ఎక్కువ చిత్రంగా కనిపిస్తారు. పుస్తకాలకు మాతృకలు మనుష్యులే. తన కథా వస్తువుకు ఏ ఉపయోగమూలేకుండా గంటసేపు మామ్ ఎదుటి వ్యక్తితో మాటాడడట.'

'నమ్మతే! కాని ఆయన తన నవలల్లో స్త్రీని ఉన్నతంగా చిత్రించలేదు. ఎందుకని? స్త్రీ అంటె ఆయనకు మంచి అభిప్రాయం లేనట్టున్నది.'

'మీ రన్నది నిజమేకాని ఆయన తన కథా వస్తువుకు తీసుకున్న పాత్రలు అలాంటివి మరి. పోతే అవి కృత్రిమం మాత్రం కావేమో?'

'మీ రలా అంటూంటే నాకొకటి జ్ఞాపకం వస్తూంది. ఆమధ్య ఒక రచయితను తన నవలను అలా విషాదాంతం ఎందుకు చేశారని ఒక పాఠకుడు అడిగాడట. దాని కాయన 'నన్నేంచేయమంటారు? అది అలా జరిగింది' అన్నాడట, తనేం దానికి బాధ్యుడు కానట్లుగా. చిత్రంగాలేదూ?' అంటూ చిన్నగా నవ్వింది.

మా సంభాషణ పరిపరివిధాలా పోతూంది. నేను రాబట్టుకోవాలన్న విషయాన్ని ఇలాంటి ప్రసంగాలనుండి రాబట్టుకోలేను. అయినా కాసేపు సాగిపోయింది. కాని, రచయిత, కథా వస్తువు, విషాదాంతంలాంటి పదాలు ఇదివరకే మాటాడి మాటాడి వాటిమీద విసుగెత్తింది. ధోరణి మార్చాలని చటుక్కున—

'అయినా కొందరికి పల్లెటూరు జీవితం నచ్చదు. మీకు పుస్తకాలు చదివే ఆసక్తి లేకపోతే ఈ పరిసరాల్లో వలసినంత విసుగెత్తే వారనుకుంటా' అన్నాడు.

'ఎందుకలా అనుకుంటున్నారు? కేవలం



పద్మాకరం

ఫోటో—వి. వి. రాయపరాజు (ఖండవిల్లి)

పుస్తకాలవల్లే రోజంతా కాలక్షేపం చేయడం అంటేగూడా అప్పుడు మళ్ళీ వాటిమీద విసుగెత్తుతుంది. పుస్తకాలు మినహాయించి నాకెంతో ప్రపంచం ఉంది.

‘సిటీలో ఇన్నాళ్ళూ యాంత్రికంగా గడిచిపోయింది. ఇక్కడ నేనేమిటో, నా పరిసరాలేమిటో ఆలోచించుకునే వ్యవధి దొరుకుతూంది. ఎవరో తరుముతూన్నట్లు, వ్యక్తిత్వం లేకుండా, ఏ విషయంపట్లా నిర్దిష్టమైన అభిప్రాయంలేకుండా ఎటు గాలి వీస్తే అటు జనసందోహంలో నేనూ కలిసి కొట్టుకుపోయి, నా పరిసరాలు, స్నేహితులు ఎలా ఉన్నా అనుకరిస్తూ, నేను ఏంచేస్తున్నదీ నిమిషంసేపు వ్యక్తావ్యక్తాలను ఆలోచించకుండా గబగబా ఇంతజీవితమూ గడిచిపోయింది. ఇక్కడ నిర్మల నిశ్శబ్ద పరిసరాల్లో నిలుచొనిచూస్తే గతమంతా గజిబిజిగా సాలెగూడులా ఉందేతప్ప గర్వించదగ్గ ఒక భిత్తికాలేదు. ఇప్పుడు ఒక నిశ్చితమైన, విశిష్టమైన జీవితం లభించిందనే అనుకుంటున్నాను.

‘అన్నిటికీమించి పెళ్ళి కావడంతోనే తల్లినయాను, చాలదూ?’ అని నవ్వింది. నిర్మలంగా ఉందానవ్వు. అలా నవ్వడం అందరికీ చేతకాదు. జీవితంలో నిజమైన తృప్తి చూసినవాళ్ళు అలా నవ్వగలరేమో!

నన్నేమీ ఆమె చూస్తున్నట్టులేదు. శూన్యంలోకి చూస్తూ చెబుతూంది.

‘పిండారబోసినట్లుండే వెన్నెల, నిర్మలమైన చల్లటిగాలి, ఆహ్లాదకరమైన ఉదయాస్తమయాలు, కళ్ళలో కాలుష్యాన్ని కడిగివేసే పచ్చటిపొలాలు, ఇక్కడ తప్పితే మరెక్కడ ఆనందించగలం చెప్పండి.’ క్షణంసేపు ఆగి నావేపుచూసి ‘కవిత్వం చెబుతున్నట్టుగా ఉందా? ఏమో ఇలా మాట్లాడతానని నేనూ అనుకోలేదు. ప్రకృతిలో ఉండే సౌందర్యాన్ని చూసిన ప్రతివారికీ అలా అనిపిస్తుందేమో. ఆ వెన్నెల్లో అసలే నిద్రపట్టదు. ఆ ఉషస్సు రోజూ చూడాలనిపిస్తుంది. చల్లటిగాలికి హృదయం పరవశిస్తుంది. పచ్చని పొలాల్లో కొంగనై నిరంతరం తిరగాలనిపిస్తుంది. వీటిపట్ల నేను ఏర్పరచుకున్న విలువ అందరూ ఇవ్వకపోవచ్చు. కాని, నేను వీటినుండి విసుగెత్తిన మేరకు నాకు సుందరమైన ఒక జీవితం కొరవడుతుంది.’

కాసేపు ఎవరమూ మాటాడలేదు. స్తబ్ధత అన్న పదం జ్ఞాపకం వచ్చింది.

గాలికి కిటికీరెక్కలు ఊగాయి. ఎండ ఏటవాలుగా ఆమె ముఖంమీద పడిపోయింది.

‘ఆ కిటికీలోంచి ఒక్కసారి బయటికి చూడండి చాలు, ఏ చిత్రకారుడూ అంత మనోజ్ఞంగా చిత్రించలేనంతటి దృశ్యం కనిపిస్తుంది’ అంది కిటికీవైపుచూస్తూ.

హఠాత్తుగా గాఢమైన నిద్రలో బలంగా కుదిపి లేపినట్టయింది.

‘ఆ చిన్న కిటికీలోంచి అవతలికి చూడండి—ఊరు అంటుకునే పొలాలు, బురద, ఇదో కూపస్థ మండూకపు జీవితం—’ సుమిత్ర మాటలు చెవుల్లో ప్రతిధ్వనించాయి. నిశ్చేతనంగా కూచున్నాను.

‘సాయంత్రాలు అలా పొలాలమధ్య నడిచి వెళ్ళి మామిడితోపులో తిరిగిరావడం అంటే నాకు చాలా ఇష్టం. వస్తారా అలా వెళ్ళివద్దాం’ అంది లేస్తూ.

అందాకా గుండెలమీదున్న బరువేదో జారిపోయినట్టుగా అనుభవం కలిగింది.

నేను యాంత్రికంగా ఆమెను అనుసరించాను.

శారద ఉండడంవల్ల ఇల్లువదిలి బయటికి రాలేదుకాని ఆ ఊళ్ళోఉన్నన్నాళ్ళూ ఎక్కువ బయటనే గడిపేవాణ్ణి. ఈ పొలాలు, చేలు దాటి అడివి, గుట్టలు అదేపనిగా తిరిగేవాణ్ణి. ఒకసారి దారితప్పి మరోఊరు వెళ్ళడం కూడా జరిగింది.

తోటంతా తిరిగి తిరుగుముఖం పట్టాం. పచ్చని పొలాల గట్టమ్మట నడుస్తున్నాం. చిరుగాలికి పొలాలు ఊగుతూంటే నీటిమీద అలల్లా కనిపించాయి. ఉండుండి ముఖంమీద వెలుగు పడినట్లయింది. కళ్లెత్తి చూశాను. అటువైపు సూర్యుడు ఎర్రనై దగ్గరగా కనిపిస్తున్నాడు. ఆ ప్రదేశం అంతా ఎర్రని వెలుగుతో నిండిపోయింది. ఏదో మాటాడదామని ఆమెవైపు చూశాను. ఆమె కొంగు అంతా భుజంమీదనుండితీసి కప్పుకొని అటువైపే చూస్తూ మౌనంగా నడుస్తూంది. మాటాడదామనుకున్న దేదో క్షణంలో మరచిపోయి ఆలోచనలో పడ్డాను.

సుమిత్ర వీణలాంటిది. సన్నగా మీటుతే చాలు ఉన్నతంగా పలుకుతుంది. కాని వీణనుండి గాంభీర్యం, విషాదం తప్పితే మరొకటి అంతగా ఆశించలేము. సుమిత్ర వీణ అవుతే శారద మురళీస్వనంలాంటిది. ఆమెకు భవిష్యత్తు ఎలాఉన్నా వర్తమానం బహు రమ్యంగా ఉంటుంది.

ఇప్పుడు అత్తయ్య ఊరు అనగానే పచ్చని పొలాలు, తెల్లని కొంగలేకాదు. రెండు విశిష్టమైన జీవితాలు గూడా జ్ఞాపకం వస్తాయి. ★